ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.11.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జార్ఖండ్ శాసనసభ ఎన్నికల కోసం బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ మేనిఫెస్టో - సంకల్ప్ పాత్రను ఈరోజు విడుదల చేస్తారు.
2. ఆత్మనిర్భర్ భారత్ ఆశించిన ఫలితాలను ఇస్తోందని, వచ్చే అయిదేళ్ళలో దేశ రక్షణ ఎగుమతులు 50 వేల కోట్ల రూపాయలకు చేరుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
3. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్. ఎస్. జైశంకర్ ఈరోజు నుంచి ఆరు రోజుల పాటు ఆస్ట్రేలియా, సింగపూర్‌లలో పర్యటిస్తారు.
4. ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్‌తో జరుగుతున్న మూడో, చివరి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది.

----------------------

**JHARKHAND-AMIT SHAH**

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ మేనిఫెస్టో - సంకల్ప్ పాత్రను ఈరోజు విడుదల చేస్తారు. ఘట్‌శిల, హజారీబాగ్‌లోని బర్కథా, ఛత్రలోని సిమారి,యా ధల్బూమ్‌గఢ్ లో ఎన్నికల

ర్యాలీలలో అమిత్ షా ప్రసంగిస్తారు. జార్ఖండ్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం అమిత్ గత రాత్రి రాంచీ చేరుకున్నారు. రాష్ట్ర బీజేపీ నేతలతో ఎన్నికల సన్నాహాలను సమీక్షిస్తారు.

**NSD**

-------------------------------

**RAJNATH DEFENCE EXPORT**

ఆత్మనిర్భర్ భారత్ ఆశించిన ఫలితాలను ఇస్తోందని, 2029-30 నాటికి దేశం రక్షణ ఎగుమతుల్లో 50 వేల కోట్ల రూపాయలకు చేరుకోవడానికి సిద్ధంగా ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో జరిగిన 65వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తూ.. మంత్రి - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్' దార్శనికతను సాకారం చేసుకునేందుకు బయటినుంచి దిగుమతి చేసుకునే అత్యాధునిక సాంకేతికతలను దేశీయంగా అభివృద్ధి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. యువకులు తమ సామర్థ్యాన్ని గ్రహించి దేశ ప్రగతికి దోహదపడాలని కోరారు. 10 ఏళ్ల క్రితం కేవలం 600 కోట్ల రూపాయల విలువైన రక్షణ ఎగుమతులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 21 వేల కోట్ల రూపాయలను అధిగమించాయని, స్వయం ప్రతిపత్తిని సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు  విజయవంతమవుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

**NSD**

------------------------------

**MEA CHINA US**:

భారత్, చైనా దేశాల మధ్య పరస్పరం అంగీకారం కుదిరిన కొత్త నిబంధనల ప్రకారం వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ నిర్వహిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్... రెండు దేశాలు, సరిహద్దు వద్ద మొహరింపు తగ్గించాలని అక్టోబర్ 21వ తేదీన అంగీకరించాయని గుర్తు చేశారు. విదేశాంగ మంత్రులు, అధికారుల స్థాయిలో చర్చలకు యంత్రాంగాలను స్థిరీకరించి, చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను పునర్ నిర్మించడం పైన దృష్టి సారిస్తామని కూడా ఆయన చెప్పారు. ఇటీవల కజాన్ లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత్, చైనా నాయకుల మధ్య జరిగిన సమావేశంలో ఈ మేరకు ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే...
అమెరికా కొన్ని భారతీయ సంస్థలపై ఆంక్షలు విధించడం గురించి ప్రస్తావిస్తూ విదేశాంగ ప్రతినిధి మనదేశంలో వ్యూహాత్మక అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక నియంత్రణలకు సంబంధించి అన్ని నిబంధనలు పనిచేస్తున్నాయని, భారతీయ చట్టాలను ఈ సంస్థలు ఉల్లంఘించడం లేదని చెప్పారు.

**NSD**

--------------------------

**JAISHANKAR-AUSTRALIA SINGAPORE**

విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్. ఎస్. జైశంకర్ ఈరోజు నుంచి ఆరు రోజుల పాటు ఆస్ట్రేలియా, సింగపూర్‌లలో పర్యటిస్తారు. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ లో నాలుగవ భారత కాన్సులేట్‌ను ప్రారంభిస్తారు. కాన్‌బెర్రాలో ఆస్ట్రేలియ విదేశాంగ మంత్రి పెన్నీ

వాంగ్‌తో కలిసి 15వ విదేశాంగ మంత్రుల సమావేశానికి సహ-అధ్యక్షత వహిస్తారు. ఆస్ట్రేలియా పార్లమెంట్ హౌస్‌లో జరగనున్న 2వ రైసినా ప్రారంభ సదస్సులో కీలకోపన్యాసం చేస్తారు. జైశంకర్ ఈ నెల 8న సింగపూర్‌కు వెళతారు. ఈ సందర్భంగా ఆసియాన్ - ఇండియా 8వ రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య సన్నిహిత భాగస్వామ్యాన్ని సింగపూర్ నాయకత్వంతో కలిసి సమీక్షిస్తారు.

**NSD**

---------------------

**THAILAND-FM**:

థాయిలాండ్ విదేశీ వ్యవహారాల మంత్రి మారిస్ సంగీయం పొంగ్ సా నిన్న విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ ను న్యూఢిల్లీలో కలుసుకున్నారు. ఆయన మన దేశంలో నాలుగు రోజుల పర్యటనలో ఉన్నారు. రెండు దేశాల మధ్య చిరకాలంగా చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని, పరస్పర సహకారం, బహుళపక్ష సహకారం, ప్రాంతీయ పరిణామాల గురించి తాము చర్చించామని జైశంకర్ తెలియజేశారు. వివేకానంద అంతర్జాతీయ ఫౌండేషన్ సభ్యులను కలుసుకున్న థాయిలాండ్ మంత్రి 'ఆసియా ధర్మ శతాబ్ది' అనే అంశం పైన ప్రసంగించారు. శాంతి సుస్థిరత కోసం గౌతమ బుద్ధుడి ప్రవచనాలను ప్రపంచమంతటా వ్యాప్తి చేయడంలో భారత్, థాయిలాండ్ కీలక పాత్ర పోషించగలవని ఆయన చెప్పారు.

**NSD**

---------------------

**RAILWAYS SPECIAL TRAINS**

పండుగ సీజన్ కారణంగా భారతీయ రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఢిల్లీ-ఎన్‌సిఆర్ నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు దాదాపు 20 పండుగ ప్రత్యేక రైళ్లు ఈరోజు బయలుదేరుతాయి. వీటిలో దర్భంగా, రాంచీ, పాట్నా, కత్రా, ముజఫర్‌పూర్, బల్లియా, కామాఖ్య, అజంగఢ్‌లకు ప్రత్యేక రైళ్లు ఉన్నాయి.

**NSD**

------------------------

**EVE CRICKET- IND NZ**

ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్‌తో జరుగుతున్న మూడో, చివరి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. న్యూజిలాండ్ ప్రస్తుతం 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత్ తరఫున రవీంద్ర జడేజా 4, రవిచంద్రన్ అశ్విన్ 3, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ చెరో వికెట్ తీశారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్ లో 263 పరుగులకు ఆలౌట్ అయింది.

**NSD**

----------------------------

**BUDDHIST CONFEDERATION**

అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య సహకారంతో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీలో ఈ నెల 5, 6 తేదీల్లో మొదటి ఆసియా బౌద్ధ శిఖరాగ్ర సదస్సు నిర్వహిస్తోంది. ఆసియాను బలోపేతం చేయడంలో బుద్ధ ధర్మం పాత్ర అనేది ఈ

శిఖరాగ్ర సమావేశం ఇతివృత్తం.  రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ శిఖరాగ్ర సమావేశం ఆసియా అంతటా వివిధ బౌద్ధ సంప్రదాయాలకు చెందిన సంఘ నాయకులు, పండితులు, నిపుణులు అభ్యాసకులను చర్చలను పెంపొందించడానికి, అవగాహనను పెంపొందించడానికి బౌద్ధ సమాజం ఎదుర్కొంటున్న సమకాలీన సవాళ్లను పరిష్కరించడానికి మార్గాలు అన్వేషిస్తారు.

**NSD**

---------------------------

**SHUKLA MP-I**
**03.11.2024**
**BUDDHIST CONFEDERATION**

Ministry of Culture in collaboration with the International Buddhist Confederation, is organizing the First Asian Buddhist Summit (ABS) on 5th and 6th November in New Delhi. The theme of this summit is 'Role of Buddha Dhamma in Strengthening Asia'. President Droupadi Murmu is expected to grace the event as the Chief Guest. The Summit will bring together Sangha leaders, scholars, experts and practitioners from various Buddhist traditions across Asia to foster dialogue, promote understanding and address contemporary challenges faced by the Buddhist community. Buddhism holds a unique position in the spiritual and cultural history of India and pan Asia. The Summit marks a unique opportunity in bringing together diverse voices of Buddha's Dhamma across Asia.

**CB/SUPARNA/**0412

**SHUKLA MP-I**
**03.11.2024**
**JHARKHAND-AMIT SHAH**

Senior BJP leader and Union Home Minister Amit Shah will release the party's manifesto - Sankalp Patra for Jharkhand Assembly elections today. Mr Shah will also address three election rallies at Dhalbhumgarh (धालभूमगढ़) in Ghatshila (घाटशिला), Barkatha (बरकट्ठा) in Hazaribagh, and Simaria in Chatra (चतरा) today. He arrived in Ranchi last night on two-day visit to Jharkhand. Mr. Shah is also scheduled to review poll preparations with state BJP leaders.

**CB/KK LAL/JHARKHAND/0406**

**SHUKLA MP-I 03.11.2024**

**JAISHANKAR-AUSTRALIA SINGAPORE**

External Affairs Minister Dr. S. Jaishankar will be on a six day visit to Australia and Singapore beginning today. During the visit, Dr Jaishankar will travel to Brisbane and inaugurate India's 4th consulate in Australia. He will also co-chair the 15th Foreign Ministers' Framework Dialogue with his Australian counterpart Penny Wong in Canberra. The External Affairs Minister will deliver the keynote address at the inaugural session of the 2nd Raisina Down Under to be held in the Australian Parliament House. He is also scheduled to have interactions with Australian leadership, parliamentarians, members of the Indian diaspora, business community, media and think tanks.

On the second leg of the visit, Dr Jaishankar will travel to Singapore for an official visit on 8th of this month, during which he will address the 8th Roundtable of ASEAN - India Network of Think Tanks. He will also meet the leadership of Singapore to review the close partnership between the two countries and explore avenues to further enhance the bilateral relationship.

**CB/ANUPAM/**0425

**SHUKLA MP-I 03.11.2024**

**RAILWAYS SPECIAL TRAINS**

Indian Railways is running special trains due to the ongoing festival

season. Around 20 festival special trains will originate from Delhi-NCR to various parts of the country today. These include special trains to Darbhanga, Ranchi, Patna, Katra, Muzaffarpur, Ballia, Kamakhya, and Azamgarh.

**CB/SUPARNA/0417**

**SHUKLA** **MP-I**
**03.11.2024**
**RAJNATH DEFENCE EXPORT**

Defence Minister Rajnath Singh has said that India's Aatmanirbhar drive is yielding the desired results and the country is poised to reach 50,000 crore rupees in defence exports by 2029-30. Addressing the 65th Foundation Day celebrations at the Indian Institute of Technology (IIT), Kanpur, the Defence Minister called upon Indian youth to indigenously develop high-end technologies, which the country imports, to realise Prime Minister Narendra Modi's vision of 'Viksit Bharat'. He stressed on the need to get a hold on high-end technology, urging the young ignited minds to realise their potential and contribute to the country's progress. He termed institutions like IIT Kanpur as academic engines, which can provide a dynamism to India in the present competitive environment. Rajnath Singh said that the government's efforts to achieve self-reliance are turning out to be highly successful as defence exports, which were around just 600 crore rupees 10 years ago, crossed a record number of 21,000 crore rupees in Financial Year 2023-24. Highlighting the increasing role of technology in the defence ecosystem across the globe amidst ongoing conflicts, the Defence Minister said that the use of drones, laser warfare, cyber warfare, precision guided missiles and hypersonic missiles has transformed warfare into a technology-oriented one. Rajnath Singh assured the government's full support in this endeavour and reiterated the commitment to take all stakeholders, including the private sector and academia, together to make India self-reliant in defence.

**CB/IANS/**0400

**GAURAV** **EP-II**
**02-11-2024**

**EVE CRICKET- IND NZ**

In cricket, New Zealand were 171 for 9 in their second innings at stumps on day two of the third and final test match against India at Wankhede stadium in Mumbai today. Conceding a lead of 28 runs, New Zealand  now have a overall lead of 143 runs. For India, Ravindra Jadeja took 4 wickets while Ravichandran Ashwin took three. Washington Sundar and Akash Deep took one wicket each.

Earlier, India were all out for 263 runs, with a solid contributions of 90 runs from Shubhman Gill and Rishabh Pant's 60. Gill and Rishabh Pant's quickfire 96-run stand off 114 balls was the defining feature of the Indian innings. Both players got to their half-centuries quickly, with Pant especially bludgeoning his way to 50 in 36 balls. Washington Sundar stayed unbeaten on 38 runs off 36 balls. For Visitors,  Ajaz Patel took a five-wicket haul.

**JPG/ NET/ 1726 HRs**